నా తెలంగాణ కోటి


కూకట్‌పల్లిలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ


బాలానగర్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి


ఫతేనగర్‌లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్


బాలాజీనగర్‌లో కార్పొరేటర్ పగుడాల శిరీష


హైదర్‌నగర్‌లో కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

జై తెలంగాణ
వాడవాడలా ఆవిర్భావ శోభ


అంజయ్యనగర్‌లో జెండాను ఎగురవేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు, బీజేవైఎం నేత ప్రకాశ్


ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


అల్లాపూర్‌లో కార్పొరేటర్ సబిహా బేగం


హెచ్ఏఎల్‌లో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి


న్యూ ఎరా పాఠశాలలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఉపాధ్యాయులు

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. రాష్ట్రం ఆవిర్భవించి పదో వసంతంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అదే విధంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ పార్టీల నాయకులు, ప్రతిప్రతినిధులు పాల్గొని అమరవీరులను త్యాగాలను స్మరించుకున్నారు. అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


వివేకానందనగర్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జెడ్సీ మమత, అధికారులు


రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు


పీజేఆర్‌నగర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ జేరిపేటి జైపాల్, మారెళ్ల శ్రీనివాసరావు


కేపీహెచ్‌బీ కాలనీలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష


రాష్ట్ర అవతరణ దినోత్సవంలో తివర్ణ పతాకాలతో చిన్నారులు


రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

కోటి రత్నాల వీణ


కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో జెండాను ఎగరవేస్తున్న మాధవరం కాంతరావు.


తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ


బీజేపీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు


బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొరదాల నరేష్


తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు రామోజు శివకుమార్


మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

క్లుప్తంగా

12న భవిష్యనిధి అదాలత్

మూసాపేట: కూకట్‌పల్లిలోని ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కార్యాలయంలో భవిష్యనిధి అదాలత్ నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ డాక్టర్ హేమంత్ తెలిపారు. ఈనెల 12వ తేదీన కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ టెర్మినల్‌లోని రెండో అంతస్తులోని పీఎఫ్ కార్యాలయంలో ఉంటుందని ఖాతాదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవటమే కాకుండా సలహాలు, సూచనలు అందించాలని కోరారు. కూకట్‌పల్లి, మియాపూర్, లింగంపల్లి, బీహెచ్ఈఎల్, జీడిమెట్ల, సనత్‌నగర్ ఖాతాదారులు పాల్గొవచ్చన్నారు.

వేడుకగా శ్రీవారి కల్యాణం


శ్రీవారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

మోతీనగర్: పాండురంగనగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బాల గోపాలం, యాగకాలం, ద్వారతోరణం, గజ కుంభారాధనం, మూలమంత్ర ఆవాహనం, బలిహరణం, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణం, స్వామివారి శాంతి కల్యాణం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం స్వామివారి ఊరేగింపులో భక్తులు పాల్గొన్నారు. దీంతో గత మూడు రోజులుగా కొనసాగిన బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి జీపీకే కృష్ణ తెలిపారు.

పరామర్శ

మోతీనగర్: మూసాపేట అవంతినగర్‌కు చెందిన సెంట్రల్ జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు మల్లేశంగుప్తా మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి శుక్రవారం మల్లేష్‌గుప్తా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట కార్పొరేటర్ మహేందర్, నాయకులు లంకల దీపక్‌రెడ్డి, రమేష్‌నాయక్, పి.సతీష్‌చారి, ఎర్రస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకులకు అభివృద్ధి కనిపించడం లేదా?


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతున్న చందంగా ప్రతి పక్ష పార్టీల నాయకుల తీరు ఉందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతుంటే కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కూకట్‌పల్లి నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో కోటి 37 లక్షల రూపాయల వ్యయంతో చెపట్టి వివిధ అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ నాయకులు నరేందర్‌గౌడ్, ఇర్ఫాన్, గడ్డం నర్సింగ్‌రావు, మేకల హరినాథ్, కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, జహంగీర్, రాజుగౌడ్, మట్టి శ్రీను, బుర్రి యాదగిరి, చారి, గణేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల సేవలు మరువలేనివి

కుత్బుల్లాపూర్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గడిచిన 9 ఏళ్లలో వ్యవధితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల 'ప్రగతి నివేదిక బుక్‌లెట్'ను ఆయన ఆవిష్కరించారు.

◆ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిజం అనేది ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. అందరు కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగల్గుతామన్నారు. తన తండ్రి స్వర్గీయ కేఎం పాండు జ్ఞాపకార్థం ప్రెస్‌క్లబ్ సమావేశ మందిరాన్ని తన సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, పథకాలు అందించడంలో ముందుంటానన్నారు.

◆ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు అందించేందుకు తప్పక సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతిసాగర్, జర్నలిస్ట్ సంఘాల అధ్యక్షులు బాలరాజు, సుధీర్ మాంకాల, లాలయ్య, శివాజీ, వెంకట్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జష్న్- ఏ-బహారన్'

రాయదుర్గం: మనూలో సాంస్కృతిక, సాహిత్య, స్పోర్ట్స్ ఫెస్టివల్‌ను 'జష్న్- ఏ-బహారన్' పేరిట నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాలు శనివారం ప్రారంభమవుతాయి. యూనివర్శిటీ స్టూడెంట్స్ యూనియన్ పర్యవేక్షణలో, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ వరకు నిర్వహిస్తారు. శనివారం ఉదయం 8 గంటలకు యూనివర్శిటీ క్యాంపస్‌లోని ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. జూన్ 12న మెగా జాబ్ ఫెయిర్‌తోపాటు వివిధ సాహిత్య, సాంస్కృతిక, క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు.

లిటరరీ క్లబ్ కార్యక్రమాలను విస్తృతం చేస్తాం

రాయదుర్గం: ఉర్దూ విశ్వవిద్యాలయంలో యూనివర్శిటీ లిటరరీ క్లబ్ (యూఎల్‌సీ) కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తామని యూనివర్శిటీ స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అలీమ్ అష్రఫ్ జైసీ పేర్కొన్నారు. ఉర్దూ యూనివర్శిటీలోని లిటరరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు కార్యక్రమాల ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అంతకుముందు 'ఉన్నత విద్యలో ముస్లీమ్‌లు'అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

విజయవంతంగా బాలుడికి శస్త్ర చికిత్స

సుభాష్‌నగర్: తొమ్మిదేళ్ల బాలుడు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కుడిచేయి పైభాగంలో గోడ కూలింది. తీవ్ర గాయం కావడంతో సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేశారు. ఆస్పత్రికి చెందిన సీనియర్ వస్కులర్ సర్జన్ డాక్టర్ సంజీవ్‌రావు ఆధ్వర్యంలో బాలుడిని పరిశీలించిన వైద్య బృందం కుడి చేయి లోపల అనేక ఇసుక, బురద రేణువులతో కణజాలం నిండిపోయిందన్నారు. అదే విధంగా కండరాల నష్టంతో ఓపెన్ గాయం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆర్థోపెడిక్ డాక్టర్ వేణుమాధవ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రఘురామ్ గాయాన్ని శస్త్ర చికిత్సతో మూసివేశారు. ప్రస్తుతం బాలుడి కుడి చేయి వేళ్లల్లో కదలికలు ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యం నిలకడగా ఉండటంతో బాలుడిని డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు.

5 కిలోల గంజాయి స్వాధీనం


డీటీఎఫ్ పోలీసులకు గంజాయితో పట్టుబడిన నిందితులు

కుత్బుల్లాపూర్: మేడ్చల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు గంజాయి విక్రయదారుల నుంచి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి విజయ్‌భాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అధికారి మాధవయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మేడ్చల్ డీటీఎఫ్ బృందం విశ్వసనీయ సమాచారం మేరకు చింతల్ బస్టాప్ సమీపంలోని ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న వనపర్తి జిల్లా గుంటిపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు, వనపర్తి జిల్లా దుప్పల్లి గ్రామానికి చెందిన శివకుమార్‌లను తనిఖీ చేయగా వారి వద్ద 5కిలోల డ్రై గంజాయి దొరికింది. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం నుండి ఓ వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి నగరంలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి సేవించే వారికి అమ్ముతున్నట్లు అంగీకరించారు. నిందితులపై కేసు నమోదు చేసిన డీటీఎఫ్ పోలీసులు తదుపరి విచారణ కోసం కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ తనిఖీల్లో డీటీఎఫ్ బృందం సభ్యులు సహదేవుడు, సలీమ్, సత్తార్, చెన్నయ్య, సంజయ్‌లు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక


ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఓల్డ్ బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.రవికుమార్ శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, నరేందర్‌గౌడ్, గడ్డం నర్సింగ్‌రావు, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు దినోత్సవం

దుండిగల్: దుండిగల్ మండల పరిధి భౌరంపేట్‌లోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద శనివారం రైతు దినోత్సవం జరుగనుందని కుత్బుల్లాపూర్ వ్యవసాయాధికారి మాధవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌తో పాటు ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని అన్నారు. రైతులు పాల్గొనాలని వ్యవసాధికారి కోరారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

చింతల్: డివిజన్‌లోని భగత్‌సింగ్‌నగర్ నల్లపోచమ్మ దేవాలయం నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఈనెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 3న నల్ల పోచమ్మ నూతన విగ్రహం ఊరేగింపు, 4వ తేదీన సాయంత్రం 4.30 గంటల నుంచి గణపతి పూజ, 5వ తేదీన ఉదయం 6గంటలకు గర్భాలయ ప్రవేశం, 6వ తేదీన భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లింపు, అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తారు.

నేడు దశాబ్ది ఉత్సవాలకు ఎమ్మెల్యే

నిజాంపేట్: తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో జరిగే వేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్ హాజరు కానున్నట్లు మేయర్ నీలారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 7.30 గంటలకు డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్‌తో కలిసి 9, 10 డివిజన్లలో కార్పొరేటర్లు పాదయాత్ర చేయనున్నారని తెలిపారు. అనంతరం భౌరంపేట్‌లోని పీఏసీఎస్ కార్యాలయంలో జరిగే రైతు దినోత్సవ వేడుకలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

డీఎస్‌టీ జియోస్పేషియల్ హ్యాకథాన్–2023 విజేతలు వీరే

రాయదుర్గం: డీఎస్‌టీ జియోస్పేషియల్ హ్యాకథాన్–2023 విజేతలుగా నలుగురిని ఎంపిక చేశారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఐఈ) పర్యవేక్షణలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ) జియోస్పేషియల్ హ్యాకథాన్–2023 చివరి ఈవెంట్ నిర్వహించింది. ఇందులో శుక్రవారం నలుగురిని విజేతలుగా ఎంపిక చేశారు.

ఫైజాన్‌ఖాన్(హైరిజల్యూషన్, డైనమిక్, కచ్చితమైన వాతావరణ సూచన–ఏపీఐ), ధనశ్రీ పాటిల్(యాప్, జియోస్పేషియల్ డేటా ద్వారా యూఎన్ ఎస్‌డీజీ లక్ష్యాలను కొలిచే యాప్), అంబరీష్ గంగూలీ(సామాజిక–ఆర్థిక డేటా జియోస్పేషియల్ డేటాతో పాటు పట్టిక డేటాతో ఏకీకృతం చేయబడింది), వీఎస్ఎస్ కిరణ్ (ముడి వచనం(టెక్స్) నుంచి ముందే నిర్వచించబడిన ఎంటీటీల సెట్‌ను సంగ్రహించడానికి, నేపథ్య మ్యాప్‌లను రూపొందించడానికి సంబంధించిన జియో కృత్రిమ మేధ ఎంటీటీ (సంస్థ రిగగ్నిషన్ మోడల్) గెలుపొందినవారిలో ఉన్నారు. ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లోని సీఐఈ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ, సర్వే ఆఫ్ ఇండియా, మైక్రోసాఫ్ట్ సహకారంతో ఈ ఈవెంట్ నిర్వహించారు. 500 కంటే ఎక్కువ దరఖాస్తులు రాగా చివరి రౌండ్‌కు 70 ఎంపిక చేశారు.